ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

## బెట్టింగ్ యాప్‌ల కేసు..సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు

➤ 2వ పేజిలో..

THURSDAY 13TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 223 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 13 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 223 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

### దర్యాప్తు సంస్థల అనుమానం

న్యూఢిల్లీ,నవంబర్12 (అక్షరం న్యూస్)

దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద సోమవారం రాత్రి జరిగిన బాంబు పేలుడు ఘటనతో యావద్దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దాడి వెనుక పాక్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు వెల్లడవుతుండటంతో మరోసారి జైషే ఉగ్రవాది మసూద్ అజార్ పేరు తెరపైకి వచ్చింది. ఐఎస్ఐ నిధులతో ఉగ్రవాదాన్ని నడిపిస్తున్న అజార్‌కు 26/11 ముంబై దాడుల నుంచి తాజాగా ఢిల్లీ బ్లాస్ట్ వరకూ ప్రమేయం ఉందని నిఘా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. పాక్ గడ్డపై అజార్ లేడని ఆ దేశం బుకాయిస్తున్నప్పటికీ ఇస్లామాబాద్ అండదండలతో అతను స్వేచ్ఛగా పాక్ గడ్డపై ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఇప్పుడు ఎర్రకోట వద్ద జరిగిన 10/11 బ్లాస్ట్‌లో ఆయన ప్రమేయంపై మరోసారి అనుమానాలు బలపడుతున్నాయి. హుండాయ్ ఐ20 కారులో నవంబర్ 10న జరిగిన పేలుడులో మృతుల సంఖ్య 12కు చేరింది. ఈ దారుణ ఘటన వెనుక జైషే మహ్మద్ ప్రమేయం ఉన్నట్టు ఆధారాలు వెలుగుచూస్తున్నాయి. మసూద్ అజార్ (56) పాక్ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ వ్యవస్థాపకుడు. ఇండియాలో అనేక ఉగ్రదాడులకు జైషే పాల్పడింది. అజార్‌ను భారత ఏజెన్సీలు గతంలో పట్టుకున్నప్పటికీ ఎయిర్ ఇండియా ఐసీ814 హైజాకింగ్ తరువాత అతన్ని విడిచిపెట్టారు. 1999 డిసెంబర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు



ఢిల్లీ నుంచి ఖాట్మండు వెళ్తున్న ఐసీ814 విమానాన్ని హైజాక్ చేసి అమృత్‌సర్, లాహోర్, దుబాయ్ మీదుగా అఫ్గానిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. బందీల విడుదలకు ప్రతిగా అజార్, మరో ఇద్దరు ఉగ్రవాదులను ఇండియా విడిచిపెట్టింది. ఆ తర్వాతే 1999-2000లో జైషే మహ్మద్ సంస్థను అజార్ స్థాపించాడు. పాకిస్థాన్ నుంచి ఈ ఉగ్రసంస్థ కార్యకలాపాలు సాగిస్తోంది. 2001లో పార్లమెంటుపై దాడి, 2008 ముంబై దాడులు, 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడి, 2019 పుల్వామా దాడిలో మసూద్ అజార్ ప్రమేయం ఉంది. తాజాగా ఢిల్లీ పేలుళ్ల ఘటనలో పలువురిని అరెస్టు చేయడంతో జైషే ప్రమేయం మరోసారి బయటకు వచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మే 7న 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. ఈ దాడుల్లో 9 ఉగ్రవాద స్థావరాలు నేలమట్టం కాగా, 100 మందికి పైగా ఉగ్రవాదులు

➤ మిగతా 2వ పేజిలో..



## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

- రాష్ట్రవ్యాప్తంగా 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్
- రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు
- రవాణా శాఖ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం సమీక్ష

హైదరాబాద్,నవంబర్12(అక్షరం న్యూస్)

వరుస రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో 33 ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్స్, రాష్ట్ర స్థాయిలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రవాణాశాఖ ఉన్నతాది .కారుల తో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా శాఖలో ఎన్‌ఫోర్స్‌మెంట్ నిఘా నిరంతరం ఉండేలా ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ చేపడుతున్నట్లు వివరించారు. అందులోభాగంగా రోడ్డు ప్రమాదాలు నియంత్రించడానికి నిబంధనలు

➤ మిగతా 2వ పేజిలో..

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

- స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు జరగాలి
- అప్పుడే స్వదేశానికి వచ్చే విషయం ఆలోచిస్తా
- మాజీప్రధాని షేక్ హసీనా వెల్లడి

న్యూఢిల్లీ,నవంబర్12(అక్షరం న్యూస్)

ప్రస్తుతం బంగ్లాలో అధికారంలో ఉన్న యూనస్ నేతత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ.. భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో తలెత్తిన ఉద్రిక్తతల కారణంగా ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆమె తిరిగి

➤ మిగతా 2వ పేజిలో..

## మేడారంలో మంత్రుల పర్యటన

- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు



ములుగు,నవంబర్12 (అక్షరం న్యూస్)

మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు

➤ మిగతా 2వ పేజిలో..

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

- యువత కొత్త ఆలోచనలతో రావాలి
- మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

హైదరాబాద్,నవంబర్12 యువత సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని మంత్రి

➤ మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు




- ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చలు
- అధికారులతో సచివాలయంలో మంత్రి ఉత్తమ్ సమీక్ష

హైదరాబాద్,నవంబర్12 (అక్షరం న్యూస్)

కాళేశ్వరం పునరుద్దరణపై శాస్త్రీయ విధానంలో చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. అయితే ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కసర్తతు జరుగుతోందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల పునరుద్ధరణకు శాస్త్రీయ, సాంకేతిక విధానంలో కసరత్తు జరుగుతోందని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ఆనకట్టల పునరుద్ధరణ సహా నీటిపారుదలశాఖకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులు, ఇంజనీర్లతో మంత్రి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. గత బిఆర్ఎస్ హయాంలో భారీ వ్యయంతో నిర్మించిన ఆనకట్టల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. మేడిగడ్డ ఆనకట్ట దెబ్బతినడానికి.. అన్నారం, సుందిళ్ల ఆనకట్టలో లీకేజీలకు గల కారణాలు, వైఫల్యాలను విజిలెన్స్, ఎన్డీఎస్ఏ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు పేర్కొన్నాయని తెలిపారు. డిజైన్లు - నిర్మాణం - నిర్వహణలో లోపాలు, సరైన నమూనా అధ్యయనాలు లేకపోవడాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక ప్రధానంగా ప్రస్తావించిందని.. ఆర్థికపరమైన అవకతవకలు, ప్రణాళికాలోపాలను జ్యుడీషియల్ కమిషన్ పేర్కొందని తెలిపారు. అవకతవకలు, నిర్లక్ష్యం వహించినందుకు కొందరు అధికారులు, ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ సిఫారసు చేసిందని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ పరంగా, ఇంజనీర్ల స్థాయిలోనూ

➤ మిగతా 2వ పేజిలో..



## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

### ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

న్యూఢిల్లీ,నవంబర్12 ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

➤ మొదటి పేజీ తరువాయి

పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ



అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నా రన్నారు. సమ్మక్క – సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు..సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

### బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు

హైదరాబాద్,నవంబర్12( బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా



ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టీ అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు. పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్ లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. వాటన్నింటినీ సీఐడీకి బదిలీ చేశారు అధికారులు. త్వరలోనే మంచు లక్ష్మీ, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.

## ఆత్మాహుతి దాడిలో మరో కారు

### గుర్తించిన కారు కోసం గాలింపు

న్యూఢిల్లీ,నవంబర్12 ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

## కాళేశ్వరం పునరుద్ధరణపై కసరత్తు

➤ మొదటి పేజీ తరువాయి

లోపాలు ఉన్నాయన్న మంత్రి.. ఆనకట్టలను సాంకేతిక విధానంలో సరిచేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటో ందని తెలిపారు. సీడీఓ లోపాలను కూడా విచారణ సంస్థలు ఎత్తిచూపినందున నైపుణ్యం కలిగిన సాంకేతిక సంస్థలు, కన్‌స్టలెంట్ల సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కన్‌స్టలెన్సీ సేవల కోసం పలు సంస్థలు ముందుకొచ్చాయని, 3 తుదిదశకు అర్హత సాధించాయన్న మంత్రి.. ఐఐటీ లాంటి సంస్థలతో కలిసి పనిచేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సీడబ్ల్యూపీఆర్ఎస్ అవసరమైన పరీక్షలు చేస్తోందని, వరద ఉధృతి తగ్గిన వెంటనే మరో 15, 20 రోజుల్లో జియోఫిజికల్, హైడ్రాలిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

లెంపులు వేసుకున్న కొండా సురేఖ

హైదరాబాద్,నవంబర్12 ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్య లపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంలో ఇప్పటికే నాగార్జున పరువనష్టం కేసు వేశారు.

## స్టార్టప్‌లు పెట్టేవారికి ప్రోత్సాహం

➤ మొదటి పేజీ తరువాయి

శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా స్వయం శక్తులుగా ఎదగాలన్నారు. అంకుర పరిశ్రమలు రూ.వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలి. స్టార్టప్‌లకు సాయం చేసేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. ఇతర దేశాల్లోని అవకాశాల కోసం చూడవద్దు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితిక మనం ఎదగాలని శ్రీధర్‌బాబు అన్నారు.

## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

హైదరాబాద్,నవంబర్12 కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్‌కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

## అటవీ అధికారులపై గ్రామస్థుల దాడి

నల్లగొండ,నవంబర్12 నల్గొండ జిల్లా చందంపేట మండలం గువ్వలగుట్ట వద్ద ఫారెస్ట్ అధికారులపై గ్రామస్థులు దాడి చేశారు. అటవీభూములు దున్నుతున్నారనే సమాచారంతో వెళ్లిన వారిపై గ్రామస్థులు దాడికి తెగించారు. గువ్వలగుట్ట వద్ద అటవీశాఖకు చెందిన భూములను గ్రామస్థులు దున్నుకుంటున్నారనే సమాచారంతో అధికారులు బుధవారం సాయంత్రం అక్కడికి వెళ్లారు. పట్టా కాగితాలు చూపించి దున్నుకోవాలని స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు.. అటవీ అధికారులు, సిబ్బందిపై రాళ్లు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గ్రామస్థుల దాడిలో ఆరుగురు అటవీ సిబ్బందికి తీవ్ర గాయాలు కావడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## వరుస రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తం

➤ మొదటి పేజీ తరువాయి

ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్, పెనాల్టీతో పాటు ఆయా వాహనాలను స్వాధీనం చేసుకుంటామని వివరించారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు వివిధ ప్రాంతాల నుంచి సమాచారం అందుతుందని చెప్పారు. శాండ్, ÷÷–ల యాష్, స్టోన్, బిల్డింగ్ మెటీరియల్స్ తరలించే వాహనాలను ప్రత్యేకంగా తనిఖీలు చేపడతామన్నారు. అందుకోసం డీటీసీ, ఎంవీఐ, ఏఎంవీఐలతో కూడిన బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణికులతో వెళ్తున్న ఆటోలు, వ్యవసాయ ట్రాక్టర్ల వారిని వేధించ వద్దని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పొన్నం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఫిట్‌నెస్ గడువు ముగిసిన వాహనాలు, ఓవర్ స్పీడ్ వాహనాలతోపాటు సీసీ బస్సులు సీజ్ చేయాలని స్పష్టం చేశారు. జేటీసీ, డీటీసీలు ప్రతి వారం రెండుసార్లు అంతర్రాష్ట్ర సీసీ బస్సులను తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. టిప్పర్లు, ట్రాలీలు టార్పాలిన్‌తో కప్పకుండా వస్తే చర్యలు తీసుకోవాలన్నారు. గత వారం చేవెళ్ల ప్రమాదం తర్వాత 2,576 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాటిలో 352 లారీలు, 43 బస్సులు ఉన్నాయని వివరించారు. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్లు వేగవంతం చేయాలని.. సిబ్బందికి శిక్షణ బాట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలకు ఉపాధి అవకాశాల కోసం మహిళా ఆటోలకు అనుమతులు మంజూరు చేయాలని మంత్రులను ఆదేశించారు. రోడ్ సేఫ్టీ మంత్ సందర్భంగా అవగాహన కార్యక్రమాలు, వ్యాస రచన పోటీలు, చిల్డ్రన్ అవేర్‌నెస్ పార్కుల వద్ద చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.

## ఢిల్లీ పేలుళ్ల వెనక జైషే మహ్మద్ ప్రమేయం

➤ మొదటి పేజీ తరువాయి

హతమయ్యారు. ఈ దాడిలో 10 మంది మసూద్ కుటుంబ సభ్యులు కూడా చనిపోయారు. ఆయన పెద్ద సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, ఆతని భార్య, మేనకోడలు, ఐదుగురు పిల్లలు ఇందులో ఉన్నారు. అజార్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. తన కుటుంబసభ్యులు చనిపిపోయినందుకు తాను బాధపడటం లేదని, తాను కూడా వారితో చనిపోయి ఉంటే బాగుండేదని అజర్ అప్పట్లో వ్యాఖ్యానించాడు. ఆ తర్వాత పంజాబ్ ప్రావిన్స్‌లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో భారత్‌పై దాడులు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశాడు. కాగా, జైషే ఉగ్రవాద సంస్థ కొత్తగా జమాత్ ఉల్-మోయినాత్ అనే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటు చేసింది. మహిళలను ఇందులో రిక్రూట్ చేసుకుని ఉగ్రవాదంపై శిక్షణ ఇస్తోంది. గత నెలలో పుల్వామా దాడి మాస్టర్‌మైండ్ ఉమర్ ఫరూఖ్ భార్య అఫిరా బీబీ ఈ సంస్థ అడ్వయిజరీ కౌన్సిల్‌లో చేరింది. జైషే లింక్స్‌పై ఇటీవల ఫరీదాబాద్‌లో అరెస్టయిన మెడికల్ కాలేజీ డాక్టర్ షహీన్ సయీద్ ఇండియాలో జమాత్ ఉల్-మోయినాత్ యూనిట్ చీఫ్‌గా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

## ఎగ్జిట్ పోల్స్‌పై విశ్వాసం లేదు

### బీహార్‌లో మాకే అధికారం ఖాయం

### మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్

పాట్నా,నవంబర్12 బీహార్‌లో తమ కూటమిదే అధికారమని, ఎగ్జిట్ పోల్స్‌ను తాము నమ్మడం లేదని మహాగట్బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వియాదవ్ స్పష్టం చేశారు. మంగళవారంతో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ముగిశాయి. మంగళవారం సాయంత్రానికే ఎన్‌డిఏ కూటమి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. ఈ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను తేజస్వియాదవ్ తోసిపుచ్చారు. తాను భ్రమల్లోనూ, అపార్థంలోనూ జీవించడం లేదని అన్నారు. ఎగ్జిట్ ఫలితాలపై బుధవారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న సాయంత్రం 6-7 అయినా ఓటు వేసేందుకు ప్రజలు క్యూల్లో నిలబడ్డారు. ఓటింగ్ ఇంకా జరుగుతుండగానే.. ఎగ్జిట్ పోల్స్ వెల్లడయ్యాయి. మేము తప్పుడు ఆశావాదంలోనూ, అపార్థంలోనూ జీవించడం లేదు అని అన్నారు. ఈ సర్వేలు కేవలం మానసికంగా దెబ్బతీయడానికి, ఎన్నికల పక్రియలో పాల్గొన్న అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి బయటకొచ్చాయి. ఈ సర్వేలను చూపిస్తున్న వారిలో ఎవరినైనా ఈ సర్వేలను ఏ నమూనా ప్రకారం చేశారని అడిగితే వారు చెప్పలేరు. ఎందుకంటే ఇలాంటి సర్వేలు చేసినా అవి ఇంకా బయటకు వెల్లడవ్వలేదు అని తేజస్వియాదవ్ విలేకరులతో అన్నారు. ఎన్నికలు ముగిసిన వెంటనే మహాగట్బంధన్ ప్రజాభిప్రాయం సేకరించింది. మాకు సానుకూలంగా ఉంది. ఈ ఎన్నికల్లో 1995 ఫలితాల కంటే మెరుగ్గాన్గే ఉండొచ్చు. బీహార్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఎన్‌డిఎకి వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేశారు. మహాగట్బంధన్‌నే గెలుస్తుంది. నవంబర్ 14న ఫలితాలు వస్తాయి. నవంబర్ 18న సిఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని నేను గతంలోనే చెప్పాను అని తేజస్వి పునరుద్ఘాటించారు.

## బంగ్లాలో శాంతియుత వాతావరణం రావాలి

➤ మొదటి పేజీ తరువాయి

తన స్వదేశానికి వెళ్లే విషయంలో అక్కడి ప్రభుత్వానికి కొన్ని షరతులు పెట్టారు. స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి బంగ్లాదేశ్‌కు వస్తానని ఆమె స్పష్టం చేశారు. అలాగే బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ పై నిషేధం ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలు నిర్వహించాలని అక్కడి ప్రజలు కూడా కోరుకుంటున్నారని ఆమె తాజాగా పీటీఐకీ ఇచ్చిన ఈమెయిల్ ఇంటర్వ్యూలో చెప్పారు. మ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో బలమైన సంబంధాలు కొనసాగించామని, యూనస్ తన మూర్ఖత్వంతో వాటిని బలహీనపరుస్తున్నారన్నారని హసీనా విమర్శించారు. కష్ట సమయంలో ఆశ్రయం కల్పించినందుకు మోడీ ప్రభుత్వానికి, భారత ప్రజలకు ఈ సందర్భంగా ఆమె కతజ్ఞతలు తెలిపారు. తాను అధికారంలో ఉన్న సమయంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనలను పరిష్కరించడంలో తమ ప్రభుత్వం విఫలమైందని, అలాంటి భయంకరమైన ఘటనల నుంచి పాఠాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. సమయంలో విద్యార్థి నాయకులు కూడా బాధ్యత తీసుకొని ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తనపై నమోదైన కేసుల విషయంలో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టులో విచారణకు హాజరవడానికి తాను సిద్ధంగా ఉన్నానని షేక్ హసీనా తెలిపారు. యూనస్ ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను హసీనా ఖండించారు. అవన్నీ రాజకీయంగా తనను బలహీనపరచడానికి చేసిన కుట్రగా పేర్కొన్నారు. విద్యార్థుల ఆందోళనలతో అనూహ్యరీతిన ప్రధాని పీఠం నుంచి దిగిపోయిన షేక్ హసీనా గతేడాది ఆగస్టు 5న బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు వచ్చారు. నాటి నుంచి ఆమె ఢిల్లీలోని ఓ రహస్య ప్రదేశంలో నివసిస్తున్నారు.

# 17 లోపు తేమ వచ్చాక ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలింపు
- ధాన్యం కొనుగోలు పై రైతులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -12 అక్షరం న్యూస్

రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 % లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. రైతులు వరి కోతల తర్వాత మంచిగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పొలం నుండి నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని కలెక్టర్ కోరారు. 17% లోపు ధాన్యంలో తేమ వచ్చేవరకు ఆర పెట్టుకోవాల్సి ఉంటుందనిలి లేకపోతే ధాన్యం కాంటా ఆలస్యంగా 4 నుంచి 5 రోజుల తర్వాత జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం వేరే రైతులు తీసుకుని వస్తే మీ కంటే వెనుక వచ్చిన ఆరిన వడ్లను కంటా పెట్టడం జరుగుతుందని అన్నారు. మన తర్వాత వచ్చిన వారి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని రైతులు బాధపడుతూ ఫిర్యాదు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని కలెక్టర్ తెలిపారు. రోజంతా ఆరబెట్టిన ధాన్యం పై లిరాత్రిపూట ప్లాస్టిక్ కవర్లు కప్పుకోవాలనిలి. లేకపోతే, రాత్రి పూట ఆరిన ధాన్యం లో మరల తేమ శాతం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ సూచించారు. రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే అదే రోజు కాంటా వేసి సంబంధిత మిల్లులకు కూడా ధాన్యాన్ని తరలిస్తారని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది పడకుండా ఉండాలంటే ధాన్యాన్ని ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని మనవి చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమంలో కాంగ్రెస్ వైఫల్యం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-12(అక్షరం న్యూస్)

అభివృద్ధి సంక్షేమ లో కాంగ్రెస్ పూర్తిగా విఫలయం అయ్యారని బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులుశీలం స్వామి అన్నారు బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6 గ్యారెంటీల పేరిట 420 హామీల పేరిట ప్రజలకు హామీలను ఇచ్చి, ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ ప్రభుత్వ చేసిన అభివృద్ధి ఏమిలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామ గ్రామన కట్టిన ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలకు పెయింట్ వేయించలేక అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం అని ఏద్దేవా చేశారు., సంక్షేమంను ప్రజలకు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మీ పేరిట అడబిడ్డలకు అందని రు. 2500 పథకం, రైతుకు ఏటా అందిస్తానన్న రు. 15 వేల భరోసా మోసం, రైతు కూలీలకు అందని రు. 12 వేలు, 2 లక్షల ఋణమాఫీ పేరిట మోసం,రు. 500 వరి బోనస్ మోసం, వృద్ధులకు చేయూత పేరుతో రు. 4 వేలు పెన్షన్ అందిస్తామని మోసపూరిత వాగ్దానాలు చేసారని అందరికీ అందని గృహ జ్యోతి, యువవికాసం పేరుతో యువతతో లక్షల దరఖాస్తు లు చేయించి ఆ పథకాన్ని అటుకెక్కించిన తీరు, విద్యా రంగం పేరుతో కాలేజీ వెళ్ళే అమ్మాయికు స్కూటీలు ఇస్తానని మోసం, మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూలు పేరుట ఘరానామోసం, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు పేరిట విద్యార్థుల మోసం చేశారని అన్నారు., ఇవే కాకుండా 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలందరినీ మోసం చేస్తున్నటువంటి తీరును ప్రజలు గ్రహించి, ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో చిత్తుచిత్తు ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పారిపెల్లి శ్రీనివాస్, పడిగే ఆంజనేయులు, కోడె శ్రీనివాస్,సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, భూక్య మధు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు అందజేత



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/నవంబర్-12(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో కొమీరే రేణుక కూతురు పవిత్ర వివాహం నేడు ఉండడం తో వారి యొక్క ఆర్థిక పరిస్థితి నీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు లకు తెలపడంతోనే మంచి మనసుతో నిరుపేద కుటుంబ పెళ్లి కూతురుకు పుస్తె మట్టెలు అందివ్వడంతో వధువు కుటుంబం కు అందచేశారు. నిరుపేద కుటుంబ సభ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు లకు ధన్యవాదాలు తెలిపారు చిట్నే ని వెంకటేశ్వర్ రావు చిప్పలపల్లి గ్రామంలోని అనేక రకాలుగా ఆర్థిక సహాయం లు చేసి ఆదుకున్నాడని వారికి మా గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు కొమ్మెట రాజమల్లు తెలిపారు

# నాణ్యమైన ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కొనుగోలు చేసిన ధాన్యం అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలి
- సుల్తానాబాద్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన పర్యటించిన జిల్లా కలెక్టర



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -12 అక్షరం న్యూస్!

ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదేరోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కే. శ్రీనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

- పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్

ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటు. బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించడన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయహే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి అరెల్లి మల్లేష్, కాల్వ రమేష్, లైశెట్టి రాజు, రాజమల్లు, తిర్రి సుధాకర్ గౌడ్, వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి, తోట సతీష్, అనకట్ల ప్రసాద్, మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్,మారుపాక అంజి, మేకల సంతోష్, నాగిశెట్టి శ్రీనివాస్, కత్తర్ల తిరుపతి, ఉమేష్, సాబీర్ పాషా, ఆర్.తిరుపతి, జీ.సాయి వంశీ, షెకిల్ తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ సి వెంటనే ప్రకటించాలి

- టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు కోల రాజమల్లులి లిజమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా పాక కుమారస్వామిలి




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 12/అక్షర న్యూస్:

జమ్మికుంట మండలంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోల రాజమల్లు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని అన్ని పాఠశాలలు తిరుగుతూ ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకున్నారు . అందులో భాగంగా ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డి.ఏలు ప్రకటించడంతో పాటు నాణ్యమైన మెరుగైన పి.ఆర్సి ని వెంటనే ప్రకటించాలని ఉపాధ్యాయ రంగ సమస్యలైన జి.పి.ఎఫ్ పెండింగ్ నిధులు, సరెండర్ లీవ్స్ నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రకాలైన పెండింగ్ బిల్స్ వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులను విద్యకు దూరం చేసే కార్యక్రమాలను ప్రక్కన పెట్టాలని ఉపాధ్యాయులు విద్య బోధనకే అంకితమయ్యే విధంగా అవకాశం ఉండాలని పర్యవేక్షణ పేరుతోనే ఉపాధ్యాయుల పైన ఒత్తిడి పెంచే విధంగా విధానాలు రూపకల్పన మానుకోవాలని సూచించారు. అనంతరం జమ్మికుంట తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శిగా పాక కుమారస్వామి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి, జమ్మికుంట మండల అధ్యక్షులు కొండపాక తిరుపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమానికి విశేష కృషి చేసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్యనికి తీరని లోటని అవినాష్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు

# స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ప్రదానం

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతిభావంతులైన సిబ్బందికి నెలవారీ గుర్తింపు




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 12 అక్షరం న్యూస్

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల సిబ్బందిలో అత్యుత్తమంగా పనితీరు చూపిన ఒక్కరికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ప్రదానం చేసే కార్యక్రమం కొనసాగుతోంది. నవంబర్ నెలకు గాను ఈ అవార్డు స్టాఫ్ నర్స్ మౌనిక గారికి లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డా. విజయ్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ జమున మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మౌనిక కృషి, సేవాభావం, రోగుల పట్ల చూపిన మానవతా దృక్పథాన్ని ప్రశంసిస్తూ అధికారులు అభినందించారు. ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సాహం పొందుతారని, అందరూ సేవా నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని సూపరింటెండెంట్ డా. శ్రీధర్ తెలిపారు.


# తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు

- పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజా కవి అందెశ్రీకి ఘన నివాళి






పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్

ప్రజా కవిగా కీర్తి అందుకున్న అందె శ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, సాహితీ లోకానికి తీరని లోటు. బుధవారం ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులు అందె శ్రీ కి ఘన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తన పాటలతో, సాహిత్యంతో అందె శ్రీ కీలక పాత్ర పోషించడన్నారు. అందె శ్రీ తెలంగాణ ఉద్యమ భావజాలాన్ని జయ జయహే తెలంగాణ గేయ రూపంలో రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. నివాళులు అర్పిస్తూ అందెశ్రీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ దుఃఖ సాగరంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రెస్ క్లబ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తిర్రి తిరుపతి గౌడ్, కోశాధికారి అరెల్లి మల్లేష్, కాల్వ రమేష్, లైశెట్టి రాజు, రాజమల్లు, తిర్రి సుధాకర్ గౌడ్, వంశీ కృష్ణ, నాగపూరి తిరుపతి, తోట సతీష్, అనకట్ల ప్రసాద్, మాచర్ల వంశీ, అడ్డగుంట రాజేందర్,మారుపాక అంజి,

మేకల సంతోష్, నాగిశెట్టి శ్రీనివాస్, కత్తర్ల తిరుపతి, ఉమేష్, సాబీర్ పాషా, ఆర్.తిరుపతి, జీ.సాయి వంశీ, షెకిల్ తదితరులు పాల్గొన్నారు


# పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు 258 పరీక్ష పాడ్లు పంపిణీ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్






కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 12/అక్షరం న్యూస్:
ఇల్లందకుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం రోజున హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంగిశెట్టి జగదీశ్వర్ రిటైర్డ్ ఉపాధ్యాయులు, మండలంలోని ఆరు జిల్లా పరిషత్ హై స్కూల్స్, కేజీబీవీలలో చదువుతున్న 158 మంది పదవ తరగతి విద్యార్థులకు, మోడల్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న 100 ఉంది విద్యార్థులకు మొత్తం258 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్ర ధా నో పా ధ్యా య ు ల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రధానోపాధ్యాయులు తస్నీన్ నజీనీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాల లో చదివే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం, పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించడం , పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన స్కూల్ టాపర్స్ కు ప్రోత్సాహక బహుమతులు అందించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం దాతృత్వ గుణం కలిగి ఉన్న వారే చేయగలుగుతారని అభినందించారు. మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వెలకట్టలేమని, ట్రస్ట్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల ద్వారా మధురమ్మ మరణించి జీవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ పి తిరుపతిరెడ్డి, ఇల్లంతకుంట ప్రధానోపాధ్యాయురాలు తజినీమ్ నజినీమ్ , ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. జయప్రకాష్, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, ఏ. సురేష్, జె. రాధికా రాణి, డి. ఉమాదేవి, పరమేశ్వర్, మరియు మోడల్ స్కూల్ అధ్యాపక బృందము వి. జయపాల్ రెడ్డి, కే. మనోజ్ కుమార్, ఎం. సురేష్, ఏ. లావణ్య, కే . శ్రీదేవి, ఏ .అశోక్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిఎం కాలనీ జీడీకే వన్ ఇంక్లైన్ మోరి వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది








జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు జి ఎం కాలనీ , జి డి కె వన్ ఇంక్ లైన్ మోరీ వద్ద పేరుకుపోయిన చెత్తను సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బంది బుధవారం తొలగించారు. ఇటు క్వార్టర్లు అటు బొగ్గు గని ఉన్న ప్రాంత%శీ% కావడంతో సింగరేణి సంస్థ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతున్నది. కొంతకాలంగా మోరీ వద్ద చెత్త కుప్పలు పేరుకు పోయి దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదు రావడంతో వెంటనే సింగరేణి అధికారులకు సమాచారం ఇచ్చి పరిష్కరించాలని ఆమె నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ అధికారులు సంబందిత సింగరేణి పారిశుద్ధ్య విభాగం సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు చెత్త కుప్పలను తొలగించారు . సింగరేణి కార్మికులతో పాటు జనగామ గ్రామానికి వెళ్ళే రహదారి కావడంతో నిత్యం రద్దీ గా ఉండే ప్రాంతంలో రాత్రి పూట చీకటి ఉండకుండా సింగరేణి ద్వారా వీధి దీపాలు ఏర్పాటు చేయించడానికి కూడా చర్యలు తీసుకోనున్నట్లు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తెలిపారు.
మల్కాపూర్ శివారు లో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ లో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చెత్త తగలబెడుతున్నారని
రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఎన్ టి పి సి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. చెత్తను కాల్చడం పై నిషేధం ఉన్నందున సదరు వ్యక్తులను గుర్తించి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకై పోరాటం ఉధృతం

- తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం
- పెద్దపల్లిలో బీసీ సంక్షేమ సంఘం ధర్నా



పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు,బీసీల హక్కులు మరియు 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి పెద్దపల్లి జిల్లాలో నూతన కార్యవర్గ నియామకం జరిగింది. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జిల్లా మరియు మండల స్థాయిలకు నూతన కార్యవర్గ నియామక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గానికి మరియు పలు మండలాలకు నూతన నాయకులను నియమించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రాల వీరేశం,జిల్లా సహాయ కార్యదర్శులుగా వంగ రవీందర్, కొమ్ము కరుణాకర్,దండే వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చర్లపల్లి రాజు గౌడ,ధర్మారం మండల ప్రధాన కార్యదర్శి మూల మల్లేశం గౌడ్,ఓదెల మండల ప్రధాన కార్యదర్శి రాపోలు హనుమంతరావును నియమించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కొమురయ్య యాదవ్,జిల్లా సలహాదారులు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ లతో కలిసి నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతతోనే హక్కులు సాధించుకోగలమని ఉద్ఘాటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యం మేరకు సంఘం పోరాటం చేస్తుందని,రాబోవు రోజుల్లో బీసీ సంఘం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. రిజర్వేషన్ల డిమాండ్ సాధనలో భాగంగా నవంబర్ 13న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి బీసీ నాయకులు,కార్యకర్తలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 17న గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 12: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 17న (సోమవారం) ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీధర్, కార్యదర్శి కొల్లూరి విజేందర్ కోశాధికారి కొలిపాక సతీష్, జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్ ఐ విజన్ కోఆర్డినేటర్ కోదాటి ప్రవీణ్ తెలిపారు.
రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో జరగబోయే ఈ శిబిరం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు రాజ్యలక్ష్మి గార్డెన్, సాయినాథ్ రెడ్డి ఆసుపత్రి ప్రాంగణం, మాండేయ కాలనీ, గోదావరిఖనిలో నిర్వహించనున్నారు.
కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ శిబిరానికి హాజరై వైద్యుల సూచనలు, చికిత్సలు పొందాలని క్లబ్ ప్రతినిధులు కోరారు. అవసరమైతే కంటి శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా చేయనున్నట్లు వారు తెలిపారు. భోజన సదుపాయం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.
ఈ శిబిరాన్ని విజయవంతం చేయడానికి క్లబ్ సభ్యులు, స్థానిక సేవా సంస్థలు మరియు ప్రజలు సహకరించాలని కోరారు.

# ఘనంగా అయ్యప్ప పూజ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:
రామగిరి మండలం రత్నాపూర్ మాజీ ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి-టీబీజీకేఎస్ యూనియన్ నాయకురాలు దుబ్బాక జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సెంటినరీ కాలనీ వారి నివాసంలో అట్టహాసంగా అయ్యప్ప పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు యూనియన్ నాయకులు మిరియాల రాజిరెడ్డి, పల్లె ప్రతిమా పివి రావు, గంట వెంకటరమణారెడ్డి, పూదరి సత్యం, సంకేశి రవీందర్, ముల్కూరి శ్రీనివాస్, బూరుగు రాజు గౌడ్,ఎల్లంకి రామారావు, కొప్పుల రవీందర్ రావు, వేగోళపు మల్లయ్య గౌడ్, పింగిలి సంపత్ రెడ్డి, గౌతమ్ శంకరయ్య, ధర్మాల సంపత్, మేకల మారుతి డాక్టర్ శరణ్య, రామిడి వెంకటేశ్వర్లు, బొడ్డు వినయ్, అది అశోక్, నీలం సంపత్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# 100 మాస్టర్ లను 150 కి పెంచడం కార్మికులను వేధించడమే

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:
100 మాస్టర్లను 150 కి పెంచడం కార్మికులను వేధించడమే అని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ -3 ఏరియాలోని సిహెచ్పి లో బుధవారం సిఐటియు ఓసిపి-1 ఫిట్ సెక్రటరీ ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు నాయకులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, సంవత్సరం లో తప్పనిసరి 100 మస్టర్లు నుండి 150 కి పెంచి కార్మికులను వేధించడం సరి కాదని, అనారోగ్య కారణాలతో విధులకు సరిగ్గా హాజరు కాని కార్మికులకు అన్యాయం జరిగే అవకాశం ఉందనీ అన్నారు. అలగే గుర్తింపు సంఘం అక్కడ యాజమాన్యం దగ్గర వత్తాసు పలికి, ఇక్కడ కార్మికుల దగ్గర మెమొరండాలు, ధర్నాలు చేస్తు ద్వంద వైఖరి అవలంబించడం సరి కాదని ఆయన ఎద్దేవా చేశారు. అదేవిధంగ స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు బహిష్కరించడం, మళ్లీ జెఏసి మీటింగ్ లలో పాల్గొంటూ, కార్మికులని మోసం చేస్తున్నారని అనారు. అలగే సొంతింటి పథకం మీద సిఐటియు వద్ద పూర్తి ప్రణాళిక ఉందని, యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. అలగే మెడికల్ బోర్డ్ ని వెంటనే యదావిధంగా నిర్వహించాలని, మెడికల్ జరిగి పెండింగ్ లో ఉన్న డిపెండెంట్లకి వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి-3 బ్రాంచ్ అధ్యక్షులు ఎ శ్రీనివాస్,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరి ఎం వెంకటేశ్వర్లు,బ్రాంచ్ నాయకులు ఎద్దు కుమార్,గోపాల్,అహ్మద్ పాషా, కారం సత్తయ్య,సదానందం,రాజేశం,రాజేష్,జగదీశ్,శశి, మల్లయ్య, మల్లేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సఖి కేంద్రం ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో అవగాహన సదస్సు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/అక్షరం న్యూస్ :-
సఖి కేంద్రం మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ పేనుకొండ లో అవగాహన కార్యక్రమం ఈ కార్యక్రమంలో సఖి కౌన్సిలర్ సరస్వతి మాట్లాడుతూ మహిళలు బాలికలకు ఎలాంటి గృహహింసకి వేధింపులకు గురైన సఖి కేంద్రం చేత చేయబడే సహాయం గురించి వివరిస్తూ మహిళలకు వైద్యం. వసతి న్యాయపరమైన సహాయం ఉచితంగా అందించబడుతుందని చెప్పారు మహిళలు బాలికలకు ఎలాంటి సమస్య ఉన్న 181 కి కాల్ చేయాలని చెప్పారు. సఖి న్యాయ సలహాదారు ఉష మాట్లాడుతూ బాధితులకు ఉచిత న్యాయ సహాయము అందించబడుతుందని వివరించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేసముద్రం మండల ఎంఈఓ పెనుగొండ హెచ్ఎం యాదగిరి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మీ గ్రామంలో గాని మీ కుటుంబాలలో గాని ఎలాంటి గృహహింస జరిగిన బాల్య వివాహాలు జరిగిన సఖి కేంద్రం వాళ్లకి ఇన్ఫామ్ చేసి తగిన సహాయం పొందవచ్చు అని చెప్పారు. విద్యార్థిని విద్యార్థులకి అవగాహన కల్పించిన సఖీ కేంద్రం వారికి ఎంఈఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణ సేవా స్ఫూర్తిలో ఆదర్శం మన సైనికుడు తిరుపతి





- **గ్రామస్తులు, చిన్ననాటి మిత్రుల హర్షం**

శంకరపట్నం/కరీంనగర్/నవంబర్ 12/అక్షరం న్యూస్:-

బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తన విధులను అత్యంత నిబద్ధతతో నిర్వర్తించి, సామాజిక సేవా పట్ల అంకితభావం చాటిన శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సైనికుడు కేశవేణి తిరుపతి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్తే బీహార్ రాష్ట్రంలోని కాంటీహార్ జిల్లా పిదాల్ గ్రామంలో ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న తిరుపతి, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లోని మల్ బజార్ బెటాలియన్‌లో సేవలందిస్తున్నాడు. సెంట్రల్ ఫోర్స్ తరపున ఆయనను ఎన్నికల విధి నిర్వహణలో బాధ్యతల కోసం బీహార్‌కు నియమించారు. విధి నిర్వహణలో నిష్ణాతుడిగా పేరుగాంచిన తిరుపతి, ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వయో వృద్ధులను,వికలాంగులను బలహీనులు, కష్టపడుతూ ఉండటం గమనించాడు. తన జాలి గల హృదయంతో తన భుజాలపై వారిని మోసుకుంటూ ఓటు వేయించటం ద్వారా నిజమైన సేవా స్ఫూర్తిని ప్రదర్శించాడు. తన చర్యతో అక్కడ ఉన్న ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు.

ఈ సంఘటన అక్కడి ప్రజలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ వైరల్ అవడంతో తిరుపతి సేవా తపనకు అనేక అభినందనలు వెల్లువెత్తాయి. తన త్యాగస్ఫూర్తి, క్రమశిక్షణ, మానవతా దృక్పథం తో గొప్ప సైనికుడి గుణగణాలను ప్రతిబింబించాయి.

విషయం తెలుసుకున్న చింతలపల్లి గ్రామస్తులు, చిన్ననాటి మిత్రులు, శ్రేయోభిలాషులు తిరుపతిని ఫోన్ ద్వారా అభినందించగా, కరీంనగర్ జిల్లాలోని శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామం కు పేరును దేశవ్యాప్తంగా ప్రతిష్టపరచావు అంటూ గర్వంగా అభిప్రాయపడ్డారు.

విధుల నిర్వహణలోనూ, సామాజిక సేవలోనూ సమానమైన నిబద్ధతతో ముందుకు సాగుతున్న సైనికుడు తిరుపతి, గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచాడు.

# రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం రెండవ వార్షికోత్సవ సభ






కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 12/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జమ్మికుంట రైతు ప్రగతి ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం రెండవ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన కార్యదర్శి జిఎన్ ఎన్ఎస్-కె.వి.కె పరిపాటి విజయపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎఫ్ పి ఓ కు ఉన్న అవకాశాల గురించి రైతులందరికీ తెలిపారు. సభ్యత్వం పొందిన ప్రతి రైతుకు స్మార్ట్ కార్డు ద్వారా ఎఫ్ పి ఓ లో ఇన్పుట్ అందించాలని అంతేకాకుండా డిజిటల్ మార్కెటింగ్ చేసి లాభాలను పొందాలని సంస్థ అభివృద్ధిలో సంఘ సభ్యులందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. హుజురాబాద్ వ్యవసాయ సహాయక సంచాలకులు సునీత హాజరై మాట్లాడుతూ ఎఫ్ పి ఓ లో ప్రస్తుతం ఉన్న ఇన్పుట్ బిజినెస్ తో పాటు హౌ టు బిజినెస్ చేసి రైతులు లాభాలు పొందాలని, రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు సలహాలు సూచనలు కావాలన్నా కానీ అన్నివేళలా అందుబాటులో ఉండి రైతులకు కావలసిన సమాచారాన్ని అందిస్తామని ఆమె తెలిపారు. జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ఎఫ్ పి ఓ కి రమేష్ జనలో ఫర్టిలైజర్ రైతులందరికీ అందే విధంగా ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. రైతు ప్రగతి చైర్మన్ సంద మహేందర్ మాట్లాడుతూ సభ్యులందరూ కూడా సంఘంలోనే చేయాలని తక్కువ ధరకు ఎయిర్పోర్ట్ అందిస్తామని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలని అన్నారు. రైతు ప్రగతి ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి సాగర్ మాట్లాడుతూ 2024 25 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను మహాసభలో సభ్యులందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త కె వి కె డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు, కెవికె శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు రైతు ప్రగతి డైరెక్టర్స్ సీఈవో అకౌంటెంట్, సంఘ సభ్యులు 280 మంది పాల్గొన్నారు.

## రాజీమార్గమే...రాజామార్గం

- **సబ్ ఇన్స్పెక్టర్ సాయికృష్ణ**

కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 12 (అక్షరం న్యూస్)



రాజీమార్గమే రాజామార్గని ఈ నెల 15వరకు నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చిగురుమామిడి సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.సాయికృష్ణ అన్నారు. బుధవారం ఎస్సై సాయి కృష్ణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పంతాలు, పట్టింపులకు పోకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అవసరం కొద్దో,ఆవేశం కొద్దో పెట్టుకున్న కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అదాలత్‌లో పాత కేసులు,సివిల్ తగాదాలు, ఆస్తి పంపకాలు, భార్యాభర్తల పంచాయితీలు, బ్యాంకు రికవరీలు, చెక్ బౌన్స్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు, కొట్లాటలు, రోడ్డు ప్రమాదాల కేసులు, పేకాట, ఎక్సైజ్ కేసులు, దొంగతనం కేసులు కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చన్నారు. పంతాలకు పోకుండా మానసిక ప్రశాంతత కోసం రాజీ మార్గం ఉత్తమమైనదని,సమస్యలు పరిష్కారాల దిశగా ఆలోచన చేయాలని, ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అత్తింటి వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 12:

అత్తింటి వేధింపులు తాళలేక యువతి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కుర్చపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రా ది కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ గ్రామానికి చెందిన సామర్ల యాదగిరి కుమార్తె దివ్య (21) మండలంలోని కుర్చపల్లికి చెందిన మంచాల తిరుమల్ 2023 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకుంది. అప్పటి నుండీ భర్తతో పాటు అత్త మామ, ఆడపడుచు తరుచుగా వరకట్నం తెమ్మని ఇబ్బందులు పెట్టేవారు. ఎన్ని ఇబ్బందులు పెట్టిన అవేమి పట్టించుకోకుండా తన బాధలను పక్కింటి వారి ఫోన్ ద్వారా తన తల్లి దండ్రులకు వివరించేది,దీంతో వారు తల్లిగారింటికి రమ్మని చెప్పినప్పుడల్లా నేను ప్రేమ వివాహం చేసుకున్న కాబట్టి తన భర్తతోనే ఇంటికి వస్తాను అని చెప్పేది. రోజులు గడుస్తున్న అత్తింటి వేధింపులు ఎక్కువ కావడంతో చేసింది ఏమిలేక ఇంట్లో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యులు గుర్తించి జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందింది. మృతురాలు తండ్రి పిర్యాదు మేరకు ముగ్గురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు.



## ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

- **ఇంటర్మీడియట్ మోడల్ అధికారి: షేక్ సలాం**



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 12/ అక్షరంన్యూస్:

విద్యార్థులను ఇప్పటినుంచి పరీక్షలకుసిద్ధం చేయాలని ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాంసూచించారుబుధవారంఆయనతెలంగాణ సాంఘిక సంక్షే మ గురుకులకళాశాలమోడల్ కళాశాల ను ఆకస్మికంగాతనిఖీచేశారు విద్యార్థుల అడ్మిషన్లకుసంబంధించిరికార్డులను తనిఖీ చేశా రుతరగతి గదులను ప్రయోగశాలలను సం దర్శించి విద్యాబోధన మెనూ ప్రకారం భోజ నానలను విద్యార్థులకు అందిస్తున్నారా లే దా అని విద్యార్థులతో మాట్లాడి ఆరా తీశా రు విద్యార్థులు మనోధైర్యంతో పరీక్షలకు స న్నద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు అనంతరం ఉపాధ్యాయుల తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చ దువులో సగటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించాల ని సూచించారు ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్ లు నాగేశ్వరరావు వై స్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ మోడల్ కళాశాల ప్రి న్సి పల్ గాంధీ అధ్యాపక బృందం తదిత రులు విద్యార్థులు పాల్గొన్నారు'

## మత్తు మోజులో పడితే జీవితం నాశనం



కరీంనగర్/ చిగురుమామిడి/నవంబర్ 12 (అక్షరం న్యూస్)

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇందుర్తి, సుందరగిరి విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ అనసూయ, రూపాదేవి అన్నారు. పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని సుందరగిరి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ లు అనసూయ,రూప దేవిలు మత్తు పదార్థాల నిర్మూలనకు సంబంధించి "మన ఊరు,మన బాధ్యత "అనే పోస్టర్లను గోడలకు అతికిస్తూప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన, విక్రయించిన,రవాణా చేసిన సాగుచేసిన,ఆన్లైన్ బెట్టింగులు ఆడిన,చట్టరీత్యా నేరమని ప్రజలకు వివరించారు.

## మౌనికకు స్టార్ పెర్మారర్ అవార్డు అందజేత




పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 అక్షరం న్యూస్‌బీ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల వారి పని తీరు ఆధారంగా ఒక్కరికి స్టార్ పెర్ఫార్మర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని, నవంబర్ నెలకు స్టాప్ నర్స్ మౌనికకు అవార్డు అందజేయడం జరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ, నర్సింగ్ సూపరింటెండెంట్ , మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు
- గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు చర్యలు
- ఆసక్తి గల విద్యార్థులకు హైదరాబాదులోని టీ వర్క్స్ సందర్శనకు ఏర్పాట్లు
- మంథని టీ వర్క్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- మంథని జూనియర్ కళాశాలలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 12 అక్షరం న్యూస్

నూతన ఆవిష్కరణ లకు ప్రభుత్వ ప్రోత్సాహం అందిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.బుధవారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని డ్రీమ్ స్టార్ట్ కార్యాలయంలో టీ వర్క్స్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక సంబంధించిన మైండ్ సెట్ మేకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి,ఇంగ్లీష్ టు తెలుగు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు మంచి కలలు కని, వాటిని సాధించేందుకు కార్యాచరణ ప్రారంభించాలని మంత్రి సూచించారు. పిల్లల ఆలోచనలను పదును పెట్టేందుకు డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కృషి చేస్తుందని అన్నారు.మంథని లోని యువకులు నూతనంగా తయారు చేసిన వ్యవసాయ పవర్ ఫిడర్, ఆధునిక హెల్మెట్ తయారి వంటి ఆవిష్కరణలు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు మంథని లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 20 పాఠశాలల్లో డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. డ్రీమ్, స్టార్ట్, రైస్ సంస్థ కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్న విద్యార్థులకు హైదరాబాద్ లోనే టీ వర్క్ సందర్శనకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు.

అనంతరం మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. రైతులకు తూకంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని, 48 గంటలో బ్యాంకు ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. అంతకంటే ముందు

మంథని జూనియర్ కళాశాలల ఆవరణలో 44 లక్షలతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో టీ వర్క్స్ సీఈఓ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నన్నయ గౌడ్, ఆర్.డి.ఓ. సురేష్, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖని ప్రధాన చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నేతలు

- ఉగ్రవాదులను ఉరి తీయాలని డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత దేశ రాజధాని ఢిల్లీ లో మొన్న రాత్రి జరిగిన ఉగ్రదాడిలో మరణించిన 9 మంది భారతీయులు నివాళు అర్పిస్తూ ఇట్టి దుర్ఘటనకు నిరసనగా ఖని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన చౌరస్తాలో ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేసి దాడులకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ఉరితీయాలని నినాదాలు చేశారు ఈ సందర్భంగా నాయకులు మెంటం ఉదయ్ రాజ్ , పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూదేశం లో ఇంతటి ఘోరానికి కారణమైన ఉగ్రవాదులను క్షేత్ర స్థాయిలో అంతం చేసే చర్యలు చేపటాల్సిన అవసరం ఉందని సూచించారు .,, ఇంతటి దుర్ఘటన జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ పర్యటనలో ఉండడం చాలా బాధాకరమని అన్నారు..,,అంతే కాకుండా చంపినోడే సంతాప సభ పెట్టినట్టు ఢిల్లీ ఉగ్ర దాడుల గురించి .,ఢిల్లీ లో అధికారం మరియు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సభ్యులు నిరసనలు చేయడం అలానే ఉందని ధ్వజం ఎత్తారు..,దేశం లో ఎన్నికలు సమీపిస్తున్న వేల ఇలాంటి ఉగ్రదాడులు జరగడం చూస్తుంటే దీని వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆరోపించారుదానికి సాక్షమే 2019 లో లోకసభ ఎన్నికల ముందు జరిగిన పుల్వామా ఘటన అని దానికి సాక్ష్యం నాటి జమ్మూ కాశ్మీర్ గవర్నర్ సత్య పాల్ మాలిక్ గారు ఇటీ వల బయటపెట్టిన భయంకరమయిన నిజాలు అని చెప్పారు%ౌఅలాగే 2024 లో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముందు జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడులకు కారకులైయిన నలుగురు ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేకపోవడం బిజెపి ప్రభుత్వానికి దేశ భద్రత పట్ల ఉన్న నిర్లక్ష్య వైఖరి మరోసారి బయటపడింది అని అన్నారు%ౌ.ఇప్పుడు కూడా బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నందువల్లే మళ్లీ సర్జికల్ స్ట్రక్స్ పేరుతో దాడులు చేసి ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నికల వేల రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు%ౌ. రా ఎన్ఐఏ సిఆర్పిఎఫ్ మరియు నిఘా సంస్థలు పలు మారు ఉగ్రదాడుల గురించి హెచ్చరించిన తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి దాడులు జరుగుతున్నాయి కాబట్టి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా , ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు%ౌఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కాల్వ లింగ స్వామి గారు , నాయిని ఓదెలు , తిప్పారపు శ్రీనివాస్ ,ధీటి బాల రాజు , కొప్పుల శంకర్ , చుక్కల శ్రీనివాస్ ,మాజీ కార్పొరేటర్లు ముస్తఫా , దొంతు శ్రీను , కొమ్ము వేణు ..,ముఖ్య నాయకులు పంజా శ్రీనివాస్ , ధూళి కట్ట సతీష్ ,కుంట సాధి , దొంతు కిరణ్ , మొబిన్, ఆరిఫ్, గజబింకర్ బాబ , అశోక్ , మహేష్ , కోల సుమంత్ , కార్తీక్ , సాయి కృష్ణ , చరణ్ , దినేష్ , తదితరులు పాల్గొన్నారు

## పలు ఎరువుల దుకాణాలు ఆకస్మికంగా తనిఖీ



మహబూబాబాద్ /కేసముద్రం మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న తో కలిసి పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ, ఎరువుల దుకాణంలో స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వైసులు,పి ఓ ఎస్ మిషన్ బాలన్స్,గోడౌన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డు తనిఖీ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని,ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్,స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని,ప్రతిరోజు ఎరువుల నిలువలను మండల వ్యవసాయ అధికారి కి తెలియజేయాలని వారు తెలియజేశారు.అదేవిధంగా ప్రతి డీలర్ ఎరువుల నియంత్రణ చట్టం 1985 లోబడి వ్యాపారం చేసుకోవాలని వారు సూచించారు, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్ పి ఓ ఎస్ మిషన్ బ్యాలెన్స్,గోడౌన్ బ్యాలెన్స్, స్టాక్ బోర్డ్ బాలన్స్ సమానంగా ఉండేటట్టు చూసుకోవాలని వారు తెలియజేశారు.అతిక్రమించిన డీలర్ల పై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం శాఖపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## ముదిరాజ్ మహా సభ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/అక్షరం న్యూస్ :-

ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ పోస్టర్ ను హైదరాబాదులో బుధవారం ఆవిష్కరించిన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ మాట్లాడుతూ ఈనెల 21 ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి గ్రామాన సంఘం నాయకులు పతాకాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్ ముదిరాజ్, ఫిషరీస్ కార్పొరేషన్ చీఫ్ ప్రమోటర్ కొత్త రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ ముదిరాజ్, ఎదురబోయిన సూరయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో బాంబు దాడి చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, నవంబర్ 12: పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఢిల్లీలోని ఎర్రకోటలో బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సోమవారం సంభవించిన బాంబు పేలుడు ఘటనలో మృతి చెందిన 12 మందికి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసమయ్యాయని, తీవ్ర నష్టం వాటిల్లిందని,. మృతి చెందిన, గాయపడిన ఒక్కొక్క కుటుంబానికి రూ. కోటి ఇవ్వాలని కోరారు. సంఘటనలో నష్ట పోయిన షాపు యజమానులు, వ్యాపార సంస్థలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పట్టుకొని కులం మతం అనే బేధం లేకుండా ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు

## గుండెపోటుతో హమాలి కార్మికుడు మృతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 12: గుండెపోటుతో హమాలి కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం నర్మెట మండలంలోని మచ్చుపహాడ్ కు చెందిన మామిడాల ఆగులు (52) స్వగ్రామం నుండి మండల కేంద్రానికి వచ్చి హమాలిగా విధులు నిర్వర్తిస్తు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో ఉదయం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్ లో పని చేస్తు ఒక్కసారిగా కుప్పకూలి పోయి మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంభాన్ని ఆర్థికంగా ఆధుకోవాలని సీఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు పోదల నాగరాజు, కడారి అంజనే యులు, వెంకటయ్య, దేవర రమేష్: వీరస్వామి, శ్రీనివాస్, మహేందర్, కాజా, సలీం తదితరులు ప్రభుత్వాన్ని కోరా రు

## రామగుండం నగరపాలక సంస్థకు యూనియన్ బ్యాంక్ ట్రాక్టర్ ట్రాలీ బహూకరణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ వినతి మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రామగుండం నగర పాలక సంస్థకు రూ 9.40 లక్షల విలువ చేసే స్వరాజ్ ట్రాక్టర్ ను ట్రాలీ తో సహా బహుకరించారు . పెద్దపల్లి లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సి హెచ్ వెంకటేష్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డి జి ఎం అపర్ణా రెడ్డి చేతులమీదుగా ట్రాక్టర్ తాళాలు స్వీకరించారు. సదరు ట్రాక్టర్ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకుంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ట్రాక్టర్ ను అందజేసిన%శీ%దుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య అవసరాలకు ఈ ట్రాక్టర్ ను ఉపయోగించుకుంటామని ఆమె తెలిపారు.



## కపాస్ కిసాన్ యాప్ రద్దు చేయాలి,కనీస మద్దతు ధరలు అమలు చేయాలి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/అక్షరం న్యూస్ :-
కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి పత్తి,మొక్కజొన్న ధాన్యం రైతుల తో మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్, స్లాట్ బుక్ చేసుకోవడం తెలియని రైతులు అట్లాగే పంటల నమోదు చేయకపోవడం వల్ల,స్లాట్ బుక్ కాకపోవడంతో రైతులు పత్తిని మార్కెట్కు తీసుకురావడం,సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రమాణాలు, నాణ్యత కలిగిన పత్తి వ్యాపారస్తులకు రూ 6851గరిష్ట,ధర,6000 వరకు రూపాయలకే అమ్ముకొని క్వింటాకు1200 నుండి 2000 రూపాయలు రూపాయలు కోల్పోయి ఎకరాకి 20వేల రూపాయలు నష్టపోతున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అధికారులుప కపాస్ కిసాన్ యాప్ రద్దుచేసి, ఎకరాకు ఏడు కింటాలు అనే నిబంధన,తొలగించి,గతంలో నిర్ధారించిన 12 క్వింటాళ్ల పత్తి కొనాలని, క్వింటాకు10075 మద్దతు ధర చెల్లించాలని, మార్క్ఫెడ్ ద్వారాకొనుగోలు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంకు మార్కెట్కు తెచ్చిన మొక్కజొన్నలన్నీ కొనాలని, ప్రైవేట్ వ్యాపారులకు 1600 నుంచి 1900 కి అమ్ముతున్నారని క్వింటాల్కు 500 నుండి800వరకు కోల్పోతున్నారు.మొక్కలకుక్వింటా కు 3000 కనీసం మద్దతు ధర చెల్లించాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని 500 బోనస్ చెల్లించాలని,ఈ కార్యక్రమంలో రైతు సంఘం కేసముద్రం మండల అధ్యక్ష కార్యదర్శులు నీరటి జలంధర్ బొబ్బల యాకూబ్ రెడ్డి,ఇస్లావత్ పతాని,జల్లే జయరాజు సోమరపు ఎల్లయ్య,చాగంటి కిషన్, బానోత్ రామ్ కోటి, పత్తి మొక్కజొన్నరైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పేలుడులో కీలక మలుపు

- వెలుగులోకి వచ్చిన సిసి టివి దృశ్యాలు

న్యూఢిల్లీ,నవంబర్12 అక్షరం న్యూస్
: ఢిల్లీ బాంబ్ పేలుడు యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. ప్రశాంతంగా ఉన్న దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కారు బ్లాస్ట్ అయింది. పెద్ద ఎత్తున విస్ఫోటనం జరగడంతో ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యారు. అక్కడికక్కడే కొందరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో పరుగులు తీశారు. తాజాగా బాంబ్ బ్లాస్ట్కు సంబంధించిన సిసి టివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్-1 సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇందులో హ్యుందాయ్ ఐ20 కారు ఒక్కసారిగా పేలిపోయింది. అధిక తీవ్రతతో కూడిన పేలుడు సంభవించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్లో రికార్డు అయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ పేలుడులో ఇప్పటి వరకు 12 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు తీవ్రంగా విచారణ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఫరీదాబాద్లో అరెస్టైన డాక్టర్ ముజమ్మిల్ నుంచి కీలక విషయాలను రాబట్టాయి. ఎర్రకోట దగ్గర జరిగిన దాడి దీపావళి నాడు ప్లాన్ చేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి. దీపావళి నాడు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో దాడి చేయాలని ప్లాన్ చేశామని.. అనంతరం ఆ ప్లాన్ రద్దు చేసుకున్నట్లుగా ముజమ్మిల్ దర్యాప్తు అధికారులకు చెప్పినట్లుగా సమాచారం. ఇక ఈ పవ÷-లాన్ను జనవరి 26, 2026న అమలు చేయాలని ప్రణాళిక వేసుకున్నామని.. ఇందులో భాగంగానే ఎర్రకోట చుట్టు పక్కల ప్రాంతాలను గుర్తించినట్లుగా ముజమ్మిల్ పోలీసులకు తెలియజేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి.

## వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

- ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు
- విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి


న్యూఢిల్లీ,నవంబర్12 అక్షరం న్యూస్
ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

# స్మోకింగ్ జోన్ (కేఫ్) సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి

# అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి డి వై ఎఫ్ ఐ విజ్ఞప్తి







జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో మైనర్ యువతనే టార్గెట్ చేసుకుంటూ విచ్చలవిడిగా కెఫేల పేరుతో స్మోకింగ్ జోన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వీటి మీద వెంటనే కఠిన చర్యలు తీసుకొని మైనర్ల ఆరోగ్యాలను కాపాడాలని బుధవారం రోజు డివైఎఫ్ఐ గోదావరిఖని టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల కమిషనర్ అరుణశ్రీ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్, గోదావరిఖని పట్టణ కార్యదర్శి అట్ల శివకుమార్, నాయకులు సూర్య మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటికే ఒకవైపు కాలుష్యం, మరోవైపు కలుషిత పదార్థాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో కనబడుతున్నాయి అని. ఇవే కాకుండా మైనర్ యువతనే ప్రధాన పెట్టుబడి లక్ష్యంగా కెఫేల పేరుతో పారిశ్రామిక ప్రాంతంలో విచ్చలవిడిగా స్మోకింగ్ జోన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ఇక్కడ ఉన్న మైనర్ యువత అంతా కూడా పెడదారుల మార్గంలో వెళుతూ వారి ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. అంతే కాకుండా అవి ఏర్పాట్లు చేసే యజమానులు అమ్మే వారిని కూడా మైనర్లనే నామమాత్ర జీతాలకు పెట్టుకొని వీటిని నడపడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు కాబట్టి వెంటనే మున్సిపల్ అధికారులు సంబంధిత వన్ టౌన్ పోలీస్ శాఖ వారు సంయుక్తంగా మైనర్ యువత ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ఈ కెఫే స్మోకింగ్ జోన్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకొని యువత ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడవలసిందిగా వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు



పెద్దపల్లి టౌన్ నవంబర్ 12 అక్షరం న్యూస్
కార్మిక, కర్షకుల, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సిపిఐ పార్టీ అని, ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం పిలుపునిచ్చారు. బుధవారం రోజున స్థానిక జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శతాబ్ది ఉత్సవాల కరపత్రం ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ భారత గడ్డపై ఏర్పడిందని, భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితులలో కమ్యూనిస్టులు మరింత బలపడాలని, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో బడుగు బలహీన వర్గాల జీవన విధానం మరింత క్లిష్టతరంగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో మైనార్టీలు, క్రిస్టియన్లకు రక్షణ లేకుండా పోయిందని, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచడానికి భారతదేశంలో సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేస్తుందని అన్నారు. కాబట్టి ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలకు పెద్దపెల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగానే కాకుండా 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పూసాల రమేష్, పట్టణ కార్యదర్శి కల్లపల్లి నవీన్ కుమార్, చంద్రగిరి ఉదయ్, పేర్క సతీష్, మాచర్ల అంజి, తగరం నరేష్, సురేష్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

**టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్**

**పోలీసుల అదుపులో కాశ్మీర్కు చెందిన అహ్మద్**

న్యూఢిల్లీ,నవంబర్12అక్షరం న్యూస్
ఫరీదాబాద్లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్ది జమ్మూకశ్మీర్లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్తో అఫ్గానిస్థాన్లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్లు ఈ మిషన్లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్కు ఇర్ఫాన్తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్కు ఫైనాన్షియర్గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

## గురుకుల పరిసరాలను పరిశుభ్రం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంథని గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్-12 అక్షరం న్యూస్
గురుకుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని గురుకులం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి హాస్టల్ లో అందించే భోజనం నాణ్యత పెంచాలని , విద్యార్థులకు రుచికరంగా వంటలు చేయించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే 10వ తరగతి పరీక్ష లలో ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించాలని ముఖ్యమైన పాఠ్యాంశాలను రివిజన్ చేయించాలని కలెక్టర్ సూచించారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పదివేల వేతనం ఇవ్వాలి
- జల్లే జయరాజు సిఐటియు మండల కార్యదర్శి



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/ అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన అనంతరం సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కోడిగుడ్ల బిల్లులు,వేతనాలు రాక నెలలు గడుస్తున్న తెచ్చిన అప్పుల కాడ వడ్డీలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని,వంట గదులు లేక వర్షాలకు కట్టెలు తడిసి కట్టెలు మండకపోవడంతో పొగతో మిడ్ డే మిల్స్ కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థినీ,విద్యార్థులకు పౌష్టికాహారం,అందించడంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముఖ్య భూమికి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు వంటగ్యాస్ ,కోడిగుడ్లు సప్లై చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా మధ్యాహ్న భోజన కార్మికులకు నేలకురూ .10,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. అదేవిధంగా ఈనెల 14వ తారీఖున కేసముద్రం మండల కేంద్రంలోని సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగే సిఐటియు మండల మహాసభను కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. జ్యోతి సుజాత శ్రీలత గాడి పెల్లి లలిత మంగమ్మ మల్లమ్మ లలిత రేణుక వినోద తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసేది ఐఎన్టియుసి మాత్రమే

- ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 12 అక్షరం న్యూస్:

కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసే సంఘం ఐ ఎన్ టి యు సి మాత్రమేనని ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ప్రభుత్వం సంస్థ సి ఎండీ తో సమన్వయంతో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.మెడికల్ బోర్డు, పేరుమార్పు వంటి అంశాలు విజిలెన్స్ కారణంగా కొంత ఆలస్యం అవుతున్నా, కార్మికులకు నష్టం కలగకుండా రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కార దిశగా యజమాన్యంతో మాట్లాడడం జరిగిందని తెలిపారు.అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.సెంటినరీ కాలనీ నుండి గోదావరిఖనికి వెళ్లే రోడ్ సమస్యను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన శ్రీధర్ బాబు గ సింగరేణి అధికారులను ఆదేశించి సర్వే చేయించారు. రోడ్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని, నివాస గృహాలకు పెయింటింగ్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని తెలిపారు.అయితే కొన్ని యూనియన్లు కార్మికుల కోసం పనిచేయకుండా, ధర్నా ల పేరుతో కార్మికులను మోసం చేస్తున్నాయని కోట రవీందర్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా నిజాయితీగా కార్మికుల పక్షాన పోరాటం చేయాలని, లేనిపక్షంలో కార్మికులే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామరావు, సలహాదారులు జక్కుల దామోదర్ రావు, బ్రాంచ్ కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, జిఎం కమిటీ సభ్యులు సాయి కృష్ణ, ఓసీ%-%1 వర్క్‌షాప్ పిట్ సెక్రటరీ సదానందం, ఏఎల్పీ పిట్ సెక్రటరీ కొమురయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ సర్వన్, ఎండీ జుబేర్, ప్రేమ్ కుమార్, పాండు తదితరులు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

## 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏ ఐ కె ఎమ్ ఎస్)తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/అక్షరం న్యూస్ :-

ఈనెల 15న నల్లగొండ లో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్ ) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు స్టేషన్ కేసముద్రంలో ఆవిష్కరించడం జరిగింది.ఈసందర్భంగా సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్మంతరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లాకు పోరాటాల ఖిల్లాగా పేరుగాంచింది ఆయన అన్నారు.అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకోవడం అంటే ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని ముందుకు వెళ్ళడమే అని ఆయన అన్నారు.భారత దేశంలో రైతు కూలీలు, కౌలు రైతులు దోపిడీ,పీడనల నుండి విముక్తి పొందడానికి సమరశీలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పాలకుల విధానాలు ఒకవైపు,ప్రకృతి వైపరిత్యాలు మరోవైపు రైతులను ఆర్థికంగా ఎంతో కుంగదీశాయని,వీటివలన రాష్ట్రంలో కోట్లాది రూపాయల పంట నష్టం కలిగిందని,ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోక పోగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరచి అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని,పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఇంకా ఈకార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎస్.కె .పెద్ద మౌలాన.ఇమామ్. మౌలాన.పెద్ద హుస్సేన్.చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 36 ఏళ్ల తరవాత శివ రీ రిలీజ్

**ఆర్జీవీ, నాగ్‌లతో సందీప్ వంగా చిట్‌చాట్**




నాగార్జున రామ్‌గోపాల్ వర్మకాంబినేషన్‌లో వచ్చిన హిట్ మూవీ 'శివ' 36 ఏళ్ల తర్వాతఈ నెల 14న రీ రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నాగ్, ఆర్జీవీలతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా చిట్‌చాట్ నిర్వహించారు. 'శివ' 36 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయబోతోంది! ఫ్యాన్స్ కోసం ప్రత్యేకమైన సంబరాలు ప్లాన్ చేశారు. ఈ వీడియోలో మూడు జంటల మధ్య సరదా, క్రేజీ ముచ్చట్లు, వెనుకబడిన హిట్ మూవీ రహస్యాలు ఇలా ఫ్యాన్స్‌కి స్పెషల్ ఎమోషనల్ మినిట్స్ పంచుకోబోతున్నారు. ఇది కేవలం ఇంట్రెస్టింగ్ వీడియో మాత్రమే కాదు, నోస్టాల్జిక్ ట్రిప్ కూడా! సందీప్, నాగ్, ఆర్జీవీ మ్యూచువల్ బాండ్, సినిమా మేకింగ్ వెనుక ఉన్న స్టోరీస్, ఫన్ రియాక్షన్స్ చూపించడంతో వీడియో మరింత స్పెషల్ అయింది.

# అందె శ్రీ సాహిత్య లోక ఆణిముత్యం


- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ కితాబు
- అందెశ్రీ మరణం సాహితీలోకానికి తీరని లోటు
- తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటలతో, సాహిత్యంతో ప్రజలను ఉత్తేజపరిచారు
- జయ జయహే తెలంగాణ గీత రచయితగా ప్రసిద్ధి
- అందె శ్రీ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి.



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 12/అక్షరం న్యూస్ :-ప్రకృతి కవిగా పేరుగాంచిన అందెశ్రీ సాహిత్య లోకంలో ఆణిముత్యం అని,అతని మరణం సాహితీ లోకానికి తీరని లోటు అని, ప్రజలంతా అతని ఆశయ సాధనకై పాటుపడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. బుధవారం మధ్యాహ్నం కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఆధ్వర్యంలో కీర్తి శేషులు అందెశ్రీ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ1961 జూలై 18న సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య అని, పేద కుటుంబంలో జన్మించిన ఈయన నాటి కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో విద్యాభ్యాసం కూడా కొనసాగించలేకపోయారని, అయినప్పటికీ సరస్వతి మాత కటాక్షంతో సాహిత్యాన్ని తన నాలుకపై నాట్యమాడించారనీ, పేద ప్రజల కష్టాలు, గ్రామీణ సామాజిక రుగ్మతలు, పరిస్థితులను తన సాహిత్యం ద్వారా జనాలకు అందించి వారిని చైతన్య పరచారని గుర్తు చేశారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన అందెశ్రీ, తన సాహిత్యం ద్వారా తన పాటల ద్వారా ప్రజలలో ఉద్యమ చైతన్యం రగిల్చి, జనాలను ఉద్యమం వైపు నడిపించి ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడానికి కారకులయ్యారని ప్రశంసించారు. అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ" అనే పాట తెలంగాణ ఉద్యమంలో కీలకంగా మారిందని, ఇప్పుడు అదే పాట తెలంగాణ రాష్ట్ర గీతంగా గుర్తించబడి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిందని వివరించారు. "పల్లెనీకు వందనములమ్మో" అనే పాటతో పల్లె గొప్పదనాన్ని, "మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు" పాటతో మనిషిలో అంతరించిపోతున్న మానవత్వం గురించి, "గలగల గజ్జెలబండి" పాటతో కాకతీయుల వైభవాన్ని, "కొమ్మ చెక్కితే బొమ్మరా%ౌ%" పాట తో గ్రామీణ దేవతల గురించి ఎంతో అద్భుతంగా వివరించారని కితాబిచ్చారుచిత్రసంగీత రంగంలో 2006లో "గంగ" చిత్రం కోసం రాసిన "ఎల్లిపోతున్నావ తల్లి" పాటకు నంది అవార్డు కూడా లభించిందన్నారు.సాహిత్య సేవల గాను కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించిందని, 2025 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయనకు ప్రభుత్వం రూ. కోటి నగదు పురస్కారాన్ని ఇచ్చి అతనిని గౌరవించిందని వివరించారు.

చదువు లేకపోయినా, "ప్రకృతి కవి" గా ప్రసిద్ధిగాంచి గ్రామీణ జీవితం, సహజ భావాలతో రాసిన అతని సాహిత్య రచనలు చిరస్మరణీయం. అందెశ్రీ జీవితాన్ని పాఠ్యాంశాలలో పొందుపరిచాలని, ఆయన ఆశయ సాధనకై కృషి చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సురేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.

# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు లేనట్లేనా!




2026 ఐపీఎల్ ప్రారంభానికి ఐదు నెలల సమయం ఉన్నా, రోజుకో కొత్త వార్త బయటకు వస్తోంది. ఇన్ని రోజులు ఆటగాళ్ల రిటెన్షన్, ట్రేడింగ్ గురించి వార్తలు రాగా తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు హోం గ్రౌండ్ మ్యాచ్?లకు సంబంధించి ఓ ప్రచారం జరుగుతోంది. వచ్చే సీజన్?లో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్? మ్యాచ్?లను బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆడడానికి అనుమతి లభించకపోవచ్చని సమాచారం.ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా, 2025 జూన్? 04న బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 10 మంది మృతి చెందారు. దీంతో స్టేడియం సామర్థ్యం, ప్రేక్షకుల భద్రతపై అనేక అనుమానాలు తలెత్తాయి. అప్పట్నుంచి చిన్నస్వామిలో అంతర్జాతీయ మ్యాచ్?లు ఒక్కటి కూడా నిర్వహించలేదు. అంతేకాకుండా వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్త వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్?కప్?లోనూ చిన్నస్వామి స్టేడియాన్ని పరిగణలోకి తీసుకోలేదు.దీంతో ఐపీఎల్ నిర్వాహకులు కూడా వచ్చే సీజన్?కు చిన్నస్వామిలో మ్యాచ్?లు నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని తెలుస్తోంది. ఐపీఎల్ అనగానే ప్రతీ మ్యాచ్?కూ స్టేడియం హౌస్?ఫుల్ అవుతుంది. అందుకే ప్రేక్షకుల భద్రతా దృష్ట్యా నిర్వాహకులు ఈ నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందట. దీంతో ఆర్సీబీ తమ హోం గ్రౌండ్ మ్యాచ్?లను వేరే స్టేడియానికి షిఫ్ట్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.వచ్చే సీజన్?లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్?లన్నీ పుణె స్టేడియంలో ఆడే ఛాన్స్ ఉంది. మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీల మధ్య చర్చలు జరిగాయి. ఈ మేరకు ఎమ్?సీఏ సెక్రటరీ కమలేశ్ పిసల్ దీనిపై స్పష్టతనిచ్చారు. అయితే డిసెంబర్?లో జరగనున్న మినీ వేలం తర్వాతే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన మీడియాతో తెలిపారు.'ఈ విషయం ప్రస్తుతానికి చర్చల దశలోనే ఉంది, ఇంకా కన్ఫార్మ్ కాలేదు. గత సీజన్?లో తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో ఆర్సీబీకి అనుమతి నిరాకరించే ఛాన్స్ ఉంది. అందుకే వాళ్లు ఒక స్టేడియం కోసం వెతుకుతున్నారు. ఈ క్రమంలోనే పుణె స్టేడియంలో హోం గ్రౌండ్ మ్యాచ్?లు నిర్వహించుకునేలా మేం వాళ్లకు ఈ ఆఫర్ ఇచ్చాము. వాళ్లు ఇతర స్టేడియాలను కూడా చూస్తున్నారు. ఇంకా ఏదీ ఫైనలైజ్ కాలేదు. దీనిపై మినీ వేలం ముగిసిన తర్వాతే స్పష్టత వస్తుంది. అయితే అంతా అనుకున్నట్లు జరిగితే, పుణె స్టేడియం ఆర్సీబీ హోం మ్యాచ్?లకు ఆతిథ్యం ఇవ్వడం దాదాపు ఖాయమవుతుంది' అని పిసల్ మీడియాకు వెల్లడించారు. ఇది ఆర్సీబీ ఫ్యాన్స్?ను నిరాశ పర్చే వార్త. ఐపీఎల్?లో అత్యంత ఎక్కువ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఆర్సీబీ ఒకటి. అక్కడి ఫ్యాన్స్ అంతా ఆర్సీబీ హోం మ్యాచ్?లకు వేల సంఖ్యలో చిన్నస్వామి స్టేడియానికి వచ్చి ఎంకరేజ్ చేస్తుంటారు. ఒకరకంగా ఆర్సీబీకీ కూడా సొంత అభిమానులే బలం. కానీ ఇప్పుడు పుణెకు మ్యాచ్?లు షిఫ్ట్ అయితే మాత్రం కర్ణాటకలో ఉన్న లోకల్ అభిమానులు మాత్రం నిరాశ చెందడం పక్కా!

# బెడ్ సీన్స్ చేసేప్పుడు నలిగిపోక తప్పదు

**మళయాల బ్యూటీ దివ్య స్వీయానుభవం**

ఇప్పటి సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో రొమాన్స్‌కి బదులుగా లిప్‌లాక్‌లు, బెడ్ సీన్స్ ఎక్కువవుతున్నాయి. ప్రేక్షకులు ఏమి కోరుకుంటే అదే చూపిస్తున్నా మని మేకర్స్ అంటున్నారు. అయితే ఇవి నటించడం అంత ఈజీ కాదని నటి దివ్య పిళ్ళై స్పష్టం చేసింది. ఎయిర్‌లైన్స్ జాబ్ నుంచి సినిమా రంగంలోకి అడుగుపెట్టిన ఈ మలయాళ బ్యూటీ, తెలుగు ప్రేక్షకులకు 'తగ్గేదేలే' సినిమాలో హీరోయిన్‌గా గుర్తుంది. ఆ సినిమాలో లిప్‌లాక్ సీన్ చేసిన దివ్య, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ అనుభవం గురించి చెప్పింది. తాను మొదటగా మలయాళంలో 'కళాపురుష్' సినిమాలో టొవినో థామస్‌తో ఇంటిమేట్ సీన్ చేశా. ఫస్ట్ నో చెప్పా చుట్టూ కెమెరాలు, జనం ఉన్నప్పుడు అసౌకర్యంగా అనిపించింది. కానీ దర్శకుడు కట్ చెప్పే వరకు నటించాల్సిందే. ఆ సమయంలో ఏం చేసినా భరించాల్సిందే.. కెమెరా ఆన్ అయిన తర్వాత నటుడు, నటి ఇద్దరూ క్యారెక్టర్‌లో లీనం కావాలి. లిప్‌లాక్ లేదా బెడ్‌సీన్ చేస్తున్నప్పుడు మనకు ఇబ్బంది అనిపించినా, ఆ ఫీలింగ్ ఫేస్‌లో కనిపించకూడదు. సీన్ పూర్తయ్యేవరకు సహ నటుడు ఏం చేసినా కూల్‌గా ఉండాలి. ఎందుకంటే ప్రేక్షకుడు చూస్తే అది ఫేక్‌గా కాకుండా నేచురల్‌గా కనిపించాలని చెప్పుకొచ్చింది దివ్య. అలాగే, 'నేను గ్లామర్ రోల్స్ చేసినా, స్క్రిప్ట్‌కి తగ్గట్టు చేస్తాను. ఎప్పుడూ లిమిట్స్ దాటను. ప్రేక్షకులు నన్ను నటిగా మాత్రమే చూడాలని కోరుకుంటానని తెలిపింది. కాగా ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో.. కొందరు నెటిజన్లు ఆమె ప్రొఫెషనలిజాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇలాంటి సీన్స్ అవసరమా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దివ్య ప్రస్తుతం రెండు మలయాళ సినిమాలు, ఒక తెలుగు వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.

